# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి



## 8-యేసు తన శిష్యులను ఎన్నుకొనుట

## (Jesus Picks His Disciples

సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color

8-యేసు తన శిష్యులను ఎన్నుకొనుట

(Jesus Picks His Disciples



# *8-యేసు తన శిష్యులను ఎన్నుకొనుట*

# (Jesus Picks His Disciples

*మార్కు 3:13-19*

వరలోకమునకు వెళ్ళుట ఎలాగో ప్రజలకు తెలుపుటకు యేసు దేవదూతలను ఎన్నుకొని ఉండాల్సిందని మనము అనుకొంటాము గాని దీనికి బదులుగా యేసు సామాన్యమైనవారిని ఎన్నుకొనెను.

ఒక దినమున యేసు వాక్యము వినుటకు అనేకమంది ప్రజలు ఆయన దగ్గరకు రాగా ఆయన వాక్యము చెప్పుటకు పేతురు అను ఒక జాలరి దోనెను అడిగి తీసికొనెను. ప్రజలందరికి సువార్త ప్రకటించుటకు ప్రభువు ఎక్కువగా పిలిచినది దీనులైన చేపలువట్టు జాలరులనే. వారిని పిలిచిన తరువాత వారిని చేపలకు బదులుగా మనుష్యులను పట్టుమని వారికి చెప్పెను. యేసును గురించి అందరికి తెలియజెప్పి వారిని దేవుని కుటుంబంలోనికి చేర్చవలసిన బాధ్యతను వారికి అప్పగించినాడు. యేసు తన సువార్తను ప్రకటించుటకు 12 మంది శిష్యులను ఎన్నుకొని వారికి అప్పగించి తాను వరలోకమునకు తిరిగి వెళ్ళినాడు. అయన వరలోకమునకు తిరిగి వెళ్ళకముందు ఆయన తన శిష్యులకు ఈ రీతిగా ఆజ్ఞాపించినాడు. "కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను." (మత్తయి 28:19-20)

ప్రార్థన

ప్రభువా, మేము నీ వాక్యమును విని రక్షింపబడి దేవుని కుటుంబములో చేరేలాగున నీ శుభవార్తను మాకు ప్రకటించుటకు నీవు పంపిన దైవజనుల నిమిత్తము బోధకుల నిమిత్తము నీకు వందనాలు చెల్లిస్తున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 21:15-17 (యేసు మాట్లాడుచున్నాడు) "నా గొఱ్ఱెపిల్లలను (చిన్న బిడ్డలను) మేపుము.... నా గొఱ్ఱెలను (పెద్దవారిని) కాయుము."

అ.కార్యములు 8:4 "కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి.'

2 తిమోతికి 4:2"వాక్యమును ప్రకటించుము."

# నక్క



నక్క చాలా అందమైన మరియు చురుకైన జంతువు. ఈ నక్క తన తెలివితేటలతో ఊహించనిరీతిగా తన శత్రువులను మోసగించి వాటిని వెర్రివాటినిగా చేయును. ఈ నక్క యేసును జ్ఞాపకము చేయుచున్నది. యేసుకూడా ఎవరూ ఊహించనిరీతిగా కార్యములను జరిగించువాడు. అందువలనే యేసు సామాన్యులనైవారిని తన శిష్యులుగా ఎన్నుకొని వారి ద్వారా గొప్ప పనిని జరిగించాడు. తన శిష్యులు ఎంతమంచివారో తెలుసుకొనుటకు యేసు తగిన తెలివితేటలు కలిగినవాడుగా ఉన్నాడు.

# యోహాను 8:12

12 యేసు మరొక సమయంలో ప్రజలకు బోధించి
నప్పుడు, "నేను ప్రపంచానికి వెలుగును. నన్ను అను
సరించినవాళ్ళు అంధకారంలో నడవరు. వాళ్ళకు
జీవితం యొక్క వెలుగు లభిస్తుంది" అని అన్నాడు.

# యోహాను 8:31,32

31 తనను నమ్మిన యూదులతో యేసు, "మీరు
నా బోధనలు పాటిస్తే, మీరు నా నిజమైన శిష్యులు.
32 అప్పుడు మీరు సత్యాన్ని గురించి తెలుసు కుంటారు.
ఆ సత్యమే మీకు స్వేచ్ఛ కలిగిస్తుంది" అని అన్నాడు.

Translated by CLCI Bible College - Nidubrolu